# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 349, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -22 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


అణ్వస్త్రాలకు బదులుగా చైనా హైడ్రోజన్ బాంబు..

## పరీక్ష విజయవంతం



అణుబాంబు అంతటి విధ్వంసం సృష్టించగల హైడ్రోజన్ బాంబు పేలినప్పుడు తప్ప తదనంతర దుష్పరిణామాలు లేని బాంబు ఇప్పటికే అమెరికా, రష్యా వద్ద హైడ్రోజన్ బాంబులు

అబిడ్స్ చౌరస్తాకు వస్తావా

## కేటీఆర్ కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్



2లో

గత పదేళ్లలో తెలంగాణకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది తెలంగాణకు కేంద్రం చేసింది అనే దానిపై చర్చకు వస్తావా హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే బీజేపీకి ఓటు వేయాలి

ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్..

## పెద్ద సంఖ్యలో మావోలు మృతి



బొకారో జిల్లా 'లుగు' కొండల్లో భారీ ఎన్ కౌంటర్

ఎనిమిది మంది మావోలను కాల్చి చంపిన బలగాలు



2

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ లేఖ

'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ

అంబేద్కర్, రోహిత్ వేముల ఎదుర్కొన్న వివక్ష మరెవరూ ఎదుర్కోకూడదన్న రాహుల్



2

## నకిలీ 500 నోట్లు వస్తున్నాయ్ జాగ్రత్త..

## ఎలా గుర్తించాలో చెప్పిన హోంశాఖ

చలామణిలోకి రూ.500 నకిలీ నోట్లు

# తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం

## రికార్డు ఉష్ణోగ్రతలు, భారీ వర్షాలు

- ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక..!!
- ఉదయం సమయంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- సాయంత్రం సమయానికి ఈదురు గాలులతో వర్షాలు
- ఏపీలో ఎండ తీవ్రత కొనసాగుతోంది
- ఈ వేసవిలోనే తొలిసారి తిరుపతిలో 43.6 డిగ్రీల గరిష్ఠ అత్యధిక ఉష్ణోగ్రత నమోదు





అమరావతి/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కొనసాగుతోంది. ఉదయం సమయంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం సమయానికి ఈదురు గాలులతో వర్షాలు కురుస్తు న్నాయి. సీమ జిల్లాల్లో గాలిలో తేమశాతం తగ్గడంతో ప్రజలు తారెత్తిపోయారు. కోస్తాలో మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత, ఉక్కపోతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. పలుచోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు చేసింది.

రికార్డు ఉష్ణోగ్రతలు

ఏపీలో ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఈ వేసవిలోనే తొలిసారి తిరుపతిలో 43.6 డిగ్రీల గరిష్ఠ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. మిగతా..2లో

రూ. 1,00,000 మార్కు

## చేరుకున్న బంగారం ధర..

- బలహీనపడుతున్న డాలర్, వాణిజ్య ఉద్రిక్తతలు పసిడి ధర పెరుగుదలకు కారణం
- సురక్షిత పెట్టుబడుల వైపు ఇన్వెస్టర్ల మొగ్గు
- ఈ ఏడాది సుమారు రూ.20,000 పెరిగిన బంగారం ధర
- అనిశ్చితి నేపథ్యంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్న వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు



ఢిల్లీ: బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకున్నాయి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత మిగతా..2లో

మోదీ పర్యటనతో అమరావతి పనులు

## ఊపందుకుంటాయి

### మే 2న ఏపీకి ప్రధాని మోదీ

- ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారు
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష
- సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం



అమరావతి: ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందుకుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు. ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు మిగతా..2లో

# బోస్టన్: ఈసీ రాజీ పడింది..

## ఆ వ్యవస్థలోనే ఏదో తప్పిదం ఉంది

- మహా ఎన్నికలకు సంబంధించిన వీడియోలు చూపించాలి
- రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- అలా అడగడానికి వీలు లేదంటూ చట్టాన్ని కూడా మార్చేశారు"
- ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల



న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల వ్యవస్థ రాజీ పడినట్లు కనిపిస్తోందని, ఆ వ్యవస్థలోనే ఏదో తప్పు ఉందంటూ వ్యాఖ్యానించారాయన. ఈ క్రమంలో మహారాష్ట్ర ఎన్నికల ప్రస్తావననూ ఆయన తీసుకొచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ .. ఆదివారం బోస్టన్‌లో ప్రవాస భారతీయులు పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. "ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో 5.30 గంటల నుంచి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది ఓటు వేసినట్లు ఎన్నికల సంఘం చెప్పింది. ఒక్కో ఓటర్ ఓటు వేయడానికి 3 నిమిషాల సమయం పడుతుంది. అలాంటప్పుడు మిగతా..2లో

# ఎక్స్పోలోని భారత పెవిలియన్‌లో

## తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది



- ఒసాకా ఎక్స్పోలో పాల్గొన్న భారతదేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం విశేషం
- ప్రతి ఐదేళ్లకు ఒసాకా ఎక్స్పోను నిర్వహిస్తారు
- ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు

హైదరాబాద్: జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్పోలో తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎక్స్పోలోని భారత పెవిలియన్‌లో తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఐదేళ్లకు ఒసాకా ఎక్స్పోను నిర్వహిస్తారు. ఒసాకా ఎక్స్పోలో పాల్గొన్న భారతదేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం విశేషం. ఒసాకా ఎక్స్పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచ వ్యాప్తంగా వచ్చే సందర్శకులకు ప్రదర్శించనుంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

జాతీయ సివిల్ సర్వీసుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సర్వీసెస్ అధికారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, సుపరిపాలనలో సివిల్ సర్వీసెస్ అధికారులు పోషించే కీలక పాత్రను స్మరించే రోజుగా ఈ దినం నిలుస్తుందని ముఖ్యమంత్రి తమ సందేశంలో పేర్కొన్నారు. ప్రజాప్రయోజన విధానాల రూపకల్పన, అమలులో సివిల్ సర్వీసెస్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, వారి అంకితభావంతో కూడిన సేవ రాష్ట్ర, దేశ పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని ఆయన నొక్కిచెప్పారు. సమగ్రత, జవాబుదారీతనం, ప్రజా సంక్షేమ విలువలను నిలబెట్టడంలో వారి ప్రయత్నాలను ప్రశంసిస్తూ, సివిల్ సర్వీసెస్ అధికారుల అచంచల నిబద్ధత, వృత్తి నైపుణ్యాన్ని ముఖ్యమంత్రి గారు కొనియాడారు.

తెలంగాణ సెక్రటరియేట్‌లో

## నకిలీ ఉద్యోగుల కలకలం..

- సెక్రటేరియట్ భద్రత ఏర్పాట్లు, సీఎం ఎంట్రీ, ఎగ్జిట్ సీసీ కెమెరాల నిఘాపై జీఏడీ ఆరా
- సీఎం రేవంత్‌రెడ్డి ఎంట్రీ ,ఎగ్జిట్ మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఎస్పీఎఫ్‌పై జీఏడీ ఆగ్రహం వ్యక్తం
- మొత్తం 246 సీసీ కెమెరాలు మరో 30 కెమెరాలు పెట్టే యోచనలో ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి



హైదరాబాద్ : తెలంగాణ సెక్రటరియేట్‌లో నకిలీ ఉద్యోగుల కలకలంపై సీఎం రేవంత్ సర్కార్ సీరియస్ అయ్యింది. సెక్రటేరియట్ భద్రత ఏర్పాట్లు, సీఎం ఎంట్రీ, ఎగ్జిట్ సీసీ కెమెరాల నిఘాపై జీఏడీ ఆరాతీ తీసింది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి ఎంట్రీ ,ఎగ్జిట్ మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఎస్పీఎఫ్‌పై జీఏడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే సెక్రటరియేట్ మిగతా..2లో



2లో

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

ఈస్టర్ సందర్భంగా ఆయన పేరిట సందేశం వెలువడగా..

కొన్ని గంటలకే ఆయన మృతి

గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డ పోప్ ఫ్రాన్సిస్

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కావాలనే ఎన్నికలకు దూరంగా ఉన్నాయి

- అక్కడ బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయి
- ఈ రెండు పార్టీలు మజ్లిస్ పార్టీకి అండగా నిలబడుతున్నాయని ఆరోపణ
- ఓటు వేయకుండా కార్పొరేటర్లను బీఆర్ఎస్ అగ్రనేతలు బెదిరిస్తున్నారని ఆగ్రహం



## నైట్ క్లబ్ బౌన్సర్ నుంచి వాటికన్ వరకు...

# పోప్ ఫ్రాన్సిస్ జీవిత ప్రస్థానం ఇదిగో!

## వాటికన్‌లో పోప్ ఫ్రాన్సిస్ తుదిశ్వాస




### పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో అర్జెంటీనాలో జననం

ఢిల్లీ: ప్రపంచ క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ (88) సోమవారం నాడు వాటికన్‌లో కన్నుమూశారు. ఈస్టర్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపిన మరుసటి రోజే, ఏప్రిల్ 21న ఆయన తుదిశ్వాస విడిచినట్లు వాటికన్ అధికారికంగా ప్రకటించింది. వాటికన్‌లోని కాసా శాంటా మార్టా నివాసంలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:35 గంటలకు పోప్ ఫ్రాన్సిస్ స్వర్గస్థులయ్యారని వాటికన్ న్యూస్ తమ వెబ్‌సైట్‌లో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్‌కు ఫిబ్రవరి 18న డబుల్ న్యుమోనియా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. పోప్ మరణవార్తను అపోస్టోలిక్ ఛాంబర్ కామెర్లెంగో, కార్డినల్ కెవిన్ ఫారెల్ ధృవీకరించారు.

**సాధారణ వ్యక్తి నుంచి పోప్ వరకు అసాధారణ ప్రస్థానం**

పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. ఆయన డిసెంబర్ 1936 17న అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జన్మించారు. ఇటలీ నుంచి వలస వచ్చిన మారియో జోస్ బెర్గోగ్లియో, రెజీనా మరియా సివోరి దంపతుల ఐదుగురు సంతానంలో ఆయనే పెద్దవారు. తండ్రి అకౌంటెంట్ కాగా, తల్లి ఇటాలియన్ వలసదారుల కుమార్తె. క్రైస్తవ మతగురువుగా మారడానికి ముందు, జార్జ్ మారియో బెర్గోగ్లియో పలు సాధారణ ఉద్యోగాలు చేశారు. నైట్‌క్లబ్‌లో బౌన్సర్‌గా, స్కూల్‌లో స్వీపర్‌గా, రసాయన ప్రయోగశాలలో టెక్నీషియన్‌గా పనిచేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2013లో రోమ్‌లోని ఒక చర్చిలో మాట్లాడుతూ, తాను నేలలు తుడవడం, కెమికల్ ల్యాబ్‌లో పనిచేయడం, హైస్కూల్‌లో బోధించడం, చివరికి క్లబ్బులలో గొడవ చేసేవారిని నియంత్రించడానికి బౌన్సర్‌గా కూడా పనిచేశానని ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే, బౌన్సర్‌గా తన అనుభవాల గురించి లేదా అవి తన నాయకత్వాన్ని ఎలా ప్రభావితం చేశాయనే దానిపై ఆయన వివరాలు పంచుకోలేదు. బదులుగా, సాహిత్యం, మనస్తత్వశాస్త్రాన్ని బోధించడం ద్వారా ప్రజలను తిరిగి చర్చి వైపు ఎలా తీసుకురావాలో నేర్చుకున్నానని ఆయన చెప్పినట్లు వాటికన్ పత్రిక 'ఎల్'ఒస్సెర్వటోర్ రొమానో' పేర్కొంది.

ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లడానికి ముందు, బెర్గోగ్లియో కెమిస్ట్రీ అభ్యసించి, టెక్నికల్ డిప్లొమా కూడా పొందారు. అయితే, తనకు ఎంతమాత్రం పరిచయం లేని, గతంలో ఎన్నడూ కలవని ఒక మతగురువుతో జరిగిన 'ఒప్పుకోలు' తన జీవితాన్ని శాశ్వతంగా మార్చివేసిందని, మతగురువు కావాలనే తన లోపలి పిలుపును అప్పుడే కనుగొన్నానని ఆయన ఒక సందర్భంలో పంచుకున్నారు. 1969 డిసెంబర్ 13న ఆయన జెస్యూట్ ఆర్డర్‌లో మతగురువుగా దీక్ష పొందారు. 1970లలో అర్జెంటీనాలో కఠినమైన నియంతృత్వ పాలన సమయంలో ఆయన ఆ దేశంలో జెస్యూట్ ఆర్డర్‌కు ప్రొవిన్షియల్ సుపీరియర్‌గా నాయకత్వం వహించారు.

**చరిత్ర సృష్టించిన 'తొలి' పోప్**

పోప్ ఫ్రాన్సిస్ అనేక 'తొలి' ఘనతలకు ప్రతీక. అమెరికా ఖండాల నుంచి ఎన్నికైన తొలి పోప్ ఆయనే. జెస్యూట్ ఆర్డర్ నుంచి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తి కూడా ఆయనే. పేదలు, అణగారిన వర్గాల పట్ల అపారమైన సేవాభావం కలిగిన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసి స్ఫూర్తితో 'ఫ్రాన్సిస్' అనే పేరును స్వీకరించిన తొలి పోప్ కూడా ఆయనే. 2013లో చారిత్రాత్మకంగా పోప్‌గా ఎన్నిక కావడానికి ముందు, ఆయన కార్డినల్ జార్జ్ మారియో బెర్గోగ్లియోగా బ్యూనస్ ఎయిర్స్ ఆర్చ్ బిషప్‌గా సేవలందించారు. 'ఫ్రాన్సిస్' అనే పేరును ఎంచుకోవడం వినయం, కరుణ, సేవ పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. శతాబ్దాల తర్వాత ఐరోపాయేతర ప్రాంతం నుంచి ఎన్నికైన తొలి పోప్ కూడా ఫ్రాన్సిస్ కావడం విశేషం. క్రీ.శ. 731 నుంచి 741 వరకు చర్చిని నడిపిన సిరియాకు చెందిన గ్రెగొరీ–III తర్వాత ఈ ఘనత సాధించిన వారు ఆయనే. గొప్ప మానవతావాదిగా పేరొందిన ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్యాథలిక్ సమాజానికి తీరని లోటు అనడంలో సందేహం లేదు.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

వాటికన్ సిటీ: క్రైస్తవ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్(88) ఇక లేరు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి చెందినట్లు వాటికన్ సిటీ వర్గాలు ప్రకటించాయి. ఈస్టర్ సందర్భంగా ఆయన పేరిట సందేశం వెలువడగా.. కొన్ని గంటలకే ఆయన మృతి చెందారని వీడియో సందేశం విడుదల చేయడం గమనార్హం. పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో 1936 డిసెంబర్ 17న ఈయన జన్మించారు. 2013లో నాటి పోప్ బెనెడిక్ట్–16 రాజీనామా చేయడంతో ఫ్రాన్సిస్ కేథలిక్ చర్చి అధిపతి అయ్యారు. ఆ ఏడాది మార్చి 13న 266వ పోప్‌గా ఎన్నికయ్యారు. అమెరికా ఖండం నుంచి ఎన్నికైక తొలి పోప్‌గా ఈయనకంటూ ఓ గుర్తింపు ఉంది. పోప్ ఫ్రాన్సిస్ తరచూ సమకాలీన సామాజిక అంశాలపై వ్యాఖ్యలు చేస్తుండేవారు. వలసదారులు, శరణార్థుల పట్ల మానవత్వంతో మెలగాలని ప్రపంచ దేశాలకు పిలుపు ఇచ్చిన ఈయన.. అదాయ అసమానతలు, వాతావరణ మార్పులు, మరణ శిక్షలకు వ్యతిరేకంగా పోరాడారు కూడా. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడగడం తీవ్ర చర్చనీయాంశమైంది. మొన్నటి అమెరికా అధ్యక్ష ఎన్నికల టైంలోనూ.. అటు ట్రంప్, ఇటు కమలా హారిస్ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు కూడా. తాజాగా ఈస్టర్ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పోప్‌ను కలుసుకున్నారు కూడా. గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డ పోప్ ఫ్రాన్సిస్.. కొన్నాళ్లపాటు ఆస్పత్రిలో చికిత్స కూడా పొందారు. వాటికన్ సిటీలోని కాసా శాంటా మార్టా నివాసంలో సోమవారం కన్నుమూసినట్లు తెలుస్తోంది. పోప్ మృతి పట్ల పలు దేశాల అధినేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

### నకిలీ 500 నోట్లు వస్తున్నాయ్ జాగ్రత్త..

## ఎలా గుర్తించాలో చెప్పిన హోంశాఖ

ఢిల్లీ: దేశంలోకి నకిలీ నోట్లు చలామణిలోకి వచ్చాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా రూ.500 నకిలీ నోట్లను పెద్ద సంఖ్యలో దుండగులు చలామణిలోకి తెచ్చారని తెలిపింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేయడం వల్ల నకిలీ నోట్లను గుర్తించడం కష్టంగా మారిందని పేర్కొంది. అయితే, నకిలీ నోట్లపై ఓ చిన్న తేడాను గుర్తించినట్లు వివరించింది. ప్రతీ నోటుపై విధిగా ఉండే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనే అక్షరాల్లో "RESERVE" పదంలో 'E' బదులు ''A' పడినట్లు వెల్లడించింది. ఈ తేడాతో నకిలీ నోట్లను గుర్తించవచ్చని సూచించింది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీలతో కూడా పంచుకొంది. మీ చేతుల్లోకి వచ్చిన రూ.500 నోటును జాగ్రత్తగా పరిశీలించి చూశాకే అంగీకరించాలని కేంద్ర హోంశాఖ సూచించింది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు.

## అమెరికా, చైనాల మధ్య ముదురుతున్న ట్రేడ్ వార్

ఢిల్లీ: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదురుతోంది. రెండు దేశాలు పోటాపోటీగా ఒకదానిపై మరొకటి టారిఫ్ లు విధించుకున్నాయి. ఈ నేపథ్యంలో తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవద్దని చైనా ఇతర దేశాలను తీవ్రంగా హెచ్చరించింది. తమ హెచ్చరికలను పెడచెవిన పెట్టి ఒప్పందాలు కుదుర్చుకోవాలని చూస్తే ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా స్పష్టం చేసింది. అమెరికాతో సుంకాలను తగ్గించుకోవడం లేదా మినహాయింపుల కోసం చర్చలు జరుపుతున్న దేశాలు, చైనాతో వాణిజ్యాన్ని తగ్గించుకునేలా అమెరికా (ట్రంప్ ప్రభుత్వం) ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. "చైనా ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఏ దేశం ఒప్పందం చేసుకున్నా దానిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం. అలాంటి పరిస్థితి తలెత్తితే, దానిని ఎప్పటికీ అంగీకరించబోమని, కచ్చితంగా ప్రతీకార చర్యలు తీసుకుంటామని" చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. "స్వప్రయోజనాల కోసం ఇతరుల ప్రయోజనాలను దెబ్బతీయడం పులి చర్మాన్ని కోరుకోవడమే. అది చివరికి విఫలమవుతుంది, ఇతరులకు హాని చేస్తుంది" అని చైనా తన ప్రకటనలో పేర్కొంది. అమెరికా ఏకపక్షంగా, రక్షణాత్మక విధానాలతో వ్యవహరిస్తోందని, సుంకాలను దుర్వినియోగం చేస్తోందని చైనా ఆరోపించింది. తమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునే సామర్థ్యం తమకుందని, అమెరికా చర్యలకు వ్యతిరేకంగా అన్ని దేశాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనాతో వాణిజ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఒక మంచి ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఈ చర్చల విషయాన్ని చైనా ధృవీకరించలేదు. తాము వాణిజ్య యుద్ధాన్ని చివరి వరకు కొనసాగిస్తామని చెబుతూనే, చర్చలకు సిద్ధమని సంకేతాలిచ్చింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ వాణిజ్య వివాదం ప్రపంచ ఆర్థిక మాంద్యానికి దారితీయవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కావాలనే ఎన్నికలకు దూరంగా ఉన్నాయి

హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఓడించేందుకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ కార్పొరేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార, ప్రతిపక్ష పార్టీలు కావాలనే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నాయని అన్నారు. ఈ రెండు పార్టీలు మజ్లిస్ పార్టీకి అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయలేదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఓటు వేయడం ప్రజాస్వామ్యంలో హక్కు అని, కానీ కార్పొరేటర్లు ఓటు వేయకుండా బీఆర్ఎస్ అగ్రనేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ రజాకార్ల వారసుల పార్టీ అని ధ్వజమెత్తారు. మతతత్వ మజ్లిస్ పార్టీతో చేతులు కలిపిన కాంగ్రెస్, బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. బీజేపీకి బలం లేకపోయినప్పటికీ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచింది. దీంతో ఈ ఎన్నికలు ఆసక్తిగా మారాయి. బీజేపీ క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లతో బీజేపీ ఎంపీలు సమావేశమైనట్లు సమాచారం.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ లేఖ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. రాష్ట్రంలో యువత హత్యలను నిరోధించేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని ఆ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు అర్థాంతరంగా తమ జీవితాలను ముగించారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో యువత హత్యలను ఆపేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రోహిత్ వేములతో పాటు లక్షలాది మంది ఎదుర్కొన్న వివక్షను ఇతరులు ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ రాశారు.

### ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్..

## పెద్ద సంఖ్యలో మావోలు మృతి

ఝార్ఖండ్: మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటివరకు చత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లు జరిగితే... తాజాగా ఇప్పుడు ఝార్ఖండ్‌కి సీన్ మారింది. ఝార్ఖండ్ లోని బొకారో జిల్లా లాల్పానియా ప్రాంతంలోని 'లుగు' కొండల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఉదయం నుంచి ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి. సీఆర్పీఎఫ్ తో కలిసి రాష్ట్ర పోలీసులు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్ లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్టు సమాచారం. ఎన్ కౌంటర్ జరిగిన ఘటనాస్థలి నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, రైఫిల్స్ వంటి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న బలగాలు వాటిని అక్కడి నుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మావోయిస్టుల ఉనికి లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మావోయిస్టులందరూ లొంగిపోవాలని... లేకపోతే ప్రాణాలతో మిగిలి ఉండరని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెచ్చరించిన సంగతి విదితమే. ఈ ఎన్ కౌంటర్ కు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## అణ్వస్త్రాలకు బదులుగా చైనా హైడ్రోజన్ బాంబు.. పరీక్ష విజయవంతం

ఢిల్లీ: అణుబాంబు తీవ్ర విధ్వంసం సృష్టిస్తుంది. అంతేకాదు, ఆ తర్వాత కొన్ని దశాబ్దాలపాటు దాని దుష్ఫలితాలను ప్రజలు అనుభవించాల్సి ఉంటుంది. అయితే, అణుబాంబు అంతటి విధ్వంసం సృష్టిస్తూనే, రేడియేషన్ వంటి తదనంతర దుష్పరిణామాలు లేని ఓ సరికొత్త బాంబును చైనా అభివృద్ధి చేసింది. అదే హైడ్రోజన్ బాంబు. తాజాగా దీనిని విజయవంతంగా పరీక్షించింది. ఇప్పటికే ఇలాంటి బాంబులు అమెరికా, రష్యాల వద్దనునున్నాయి. తాజాగా ఆ జాబితాలో ఇప్పుడు చైనా చేరింది. హైడ్రోజన్ బాంబు 1000 డిగ్రీలకుపైగా వేడిని వెలువరిస్తూ కొన్ని సెకన్లపాటు అగ్నిగోళంలో మండుతుంది. దీంతో తీవ్రమైన విధ్వంసం జరుగుతుంది. ఆ వేడికి కొన్ని లోహాలు కూడా కరిగిపోతాయి. రక్షణ పరికరాలు, సామగ్రి దెబ్బతింటాయి. చైనా చేసిన ఈ ప్రయోగ వివరాలను 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక ప్రచురించింది. చైనా షిప్ బిల్డింగ్ కార్పొరేషన్ పరిధిలోని '705 రిసెర్చ్ ఇనిస్టిట్యూట్' ఈ హైడ్రోజన్ బాంబు పరీక్షను నిర్వహించినట్టు పేర్కొంది. రెండు కిలోల మెగ్నీషియం హైడ్రైడ్ వినియోగించిన పేలుడు పరికరాన్ని నియంత్రిత పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో పరీక్షించినట్టు వెల్లడించింది. పేలుడు సమయంలో రెండు సెకన్ల పాటు 1000 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతతో కూడిన అగ్నిగోళం ఏర్పడిందని, అది సంప్రదాయ టీఎన్‌టీ (ట్రై నైట్రో టోలిన్) పేలుడు కంటే 15 రెట్లు ఎక్కువని వివరించింది. నిజానికి మెగ్నీషియం హైడ్రైడ్‌ను వివిధ రంగాల్లో శక్తి ఉత్పాదన కోసం వినియోగించేందుకు అభివృద్ధి చేశారు. ఈ పదార్థాన్ని వేడి చేసినప్పుడు హైడ్రోజన్‌ను విడుదల చేస్తుంది. దాన్ని ఇంధనంగా కూడా వినియోగిస్తారు.

## బోస్టన్: ఈసీ రాజీ పడింది.. ఆ వ్యవస్థలోనే ఏదో తప్పిదం ఉంది

మొదటి పేజి తరువాయి



అలాంటప్పుడు అంత తక్కువ వ్యవధిలో అంతమంది ఎలా ఓటు వేయగలరు?. అక్కడ ఏదో తప్పు జరిగిందని స్పష్టంగా తెలుస్తోంది" అని రాహుల్ అన్నారు. "ఎన్నికల సంఘం రాజీ పడినట్లు ఇక్కడే అర్థమవుతోంది. ఆ వ్యవస్థలోనే ఏదో తప్పిదం ఉంది. ఇదే విషయాన్ని నేను చాలాసార్లు ప్రస్తావించాను. మహా ఎన్నికలకు సంబంధించిన వీడియోలు చూపించాలని మేం అడిగాం. అందుకు ఈసీ తిరస్కరించింది. ఇప్పుడు అలా అడగడానికి వీలు లేదంటూ చట్టాన్ని కూడా మార్చేశారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే వేదికగా ఆయన అమెరికా భారత్ మధ్య సంబంధాల గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్.. సోమవారం బ్రౌన్ యూనివర్సిటీలో ప్రసంగించనున్నారు. ఇదిలా ఉంటే.. రాహుల్ గాంధీ ఈసీపై ఈ తరహా ఆరోపణలు చేయడం ఇదే తొలిసారి కాదు. అయితే.. రాహుల్ సహా పలువురు ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ఖండిస్తూ వస్తోంది. మరీ ముఖ్యంగా ఈవీఎంలను మేనేజ్ చేయొచ్చనే ఆరోపణలను కూడా తోసిపుచ్చుతూ వస్తోంది. అయినప్పటికీ వరుసగా ఆయా రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, ఓటర్ల జాబితాల ఆధారంగా ప్రతిపక్షాలు ఈసీపై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాయి.

### తెలంగాణ సెక్రటరియేట్‌లో

## నకిలీ ఉద్యోగుల కలకలం..

మొదటి పేజి తరువాయి



ఇప్పటికే సెక్రటరియేట్ మొత్తం 246 సీసీ కెమెరాలు మరో 30 కెమెరాలు పెట్టే యోచనలో ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. సీఎం ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలతో పాటు కీలకమైన 6వ అంతస్తులో భద్రత పెంచాలని నిర్ణయం తీసుకున్నాయి. సాధారణ ప్రజలు ఎంట్రీ అయ్యే సౌత్ ఈస్ట్ గేటుతో పాటు ఇన్‌సైడ్ ఎంట్రీ వద్ద మరోసారి చెకింగ్ చేయనుంది. సెక్రటరియేట్‌లో రెండంచెల భద్రత వలయాన్ని ఎస్పీఎఫ్ మోహరించింది.

## అబిడ్స్ చౌరస్తాకు వస్తావా కేటీఆర్ కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్

హైదరాబాద్: గత పదేళ్లలో తెలంగాణకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది.. అదే తెలంగాణకు కేంద్రం చేసింది అనే దానిపై చర్చకు వస్తావా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. అబిడ్స్ చౌరస్తాలో చర్చ పెట్టుకుందామా కేటీఆర్? అని ఈటల ప్రశ్నించారు. 'కాంగ్రెస్ నైజం దేశ వ్యాప్తంగా బట్టబయలైంది. మరొకవైపు కార్పొరేట్లరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయొద్దని బీఆర్ఎస్ అప్రజాస్వామిక పిలుపునిచ్చింది. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే బీజేపీకి ఓటు వేయాలి. కేంద్ర నిధులతోనే హైదరాబాద్ అభివృద్ధి. మజ్లీస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కుటుంబ పార్టీలు. ముఖ్యమంత్రి గత విదేశీ పర్యటనలోనే లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడ కనపడటలేవు. ఉన్న ఉద్యోగాలు ఇక్కడ ఊడిపోతున్నాయి. కేసీఆర్ హయంలోనే మానవ సంబంధాలు దెబ్బతిన్నాయి. అంతకుముందు ఒక ఎమ్మెల్యే ఇంటికి ఇంకో ఎమ్మెల్యే వెళ్ళేవారు. ఇప్పుడు అది లేదు' అని ఈటల విమర్శించారు..

### మోదీ పర్యటనతో అమరావతి పనులు

## ఊపందుకుంటాయి

మొదటి పేజి తరువాయి



ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు. గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

## రూ. 1,00,000 మార్కు చేరుకున్న బంగారం ధర..

ఢిల్లీ: బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకున్నాయి. అమెరికా–చైనా సుంకాల యుద్ధం నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడి వైపు చూస్తున్నారు. బలహీనపడుతున్న డాలర్, అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు బంగారం పెరుగుదలకు ప్రధాన కారణాలని విశ్లేషకులు భావిస్తున్నారు. సోమవారం నాడు ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజే రూ. 1,650 పెరిగి రూ. 99,800 వద్ద ముగిసింది. దీంతో జీఎస్టీ కలుపుకుంటే తుది ధర లక్ష రూపాయల మార్కును చేరుకుంది. శుక్రవారం సెలవు అనంతరం సోమవారం మార్కెట్లు ప్రారంభం కాగానే పసిడి పరుగులు పెట్టింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో కూడా జూన్ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టులు రూ. 96,875 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని తాకాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు బంగారం ధర సుమారు 26 శాతానికి పైగా అంటే సుమారు రూ. 20,000 పెరిగింది. డాలర్ ఇండెక్స్ గత మూడు నెలల్లో 10 శాతానికి పైగా క్షీణించి 99 మార్కు దిగువకు చేరింది. దీనికి తోడు అమెరికా–చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై నెలకొన్న ఆందోళనలు సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్‌ను పెంచుతున్నాయి. ఈ భౌగోళిక, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 3,400 డాలర్ల సమీపంలో ట్రేడ్ అవుతోంది. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం, ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్) పెట్టుబడులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయి. రాబోయే పండుగల సీజన్‌లో దేశీయంగా డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, వెండి ధర కూడా సోమవారం కిలోకు రూ. 500 పెరిగి రూ. 98,500కి చేరుకుంది.

## తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం

మొదటి పేజి తరువాయి

తిరుపతిలో 43.6 డిగ్రీల గరిష్ఠ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే, నంద్యాల జిల్లా అవుకులో 42.6, తిరుపతి జిల్లా వెంకటగిరి, చిత్తూరు జిల్లా నగరి, ప్రకాశం జిల్లా పునుగోడులో 42.5, నెల్లూరు జిల్లా మునుబోలులో 42.4, పల్నాడు జిల్లా వినుకొండ, కడప జిల్లా ఉప్పలూరులో 42.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు విస్తరించిన ఉపరితలద్రోణి, ఎండ తీవ్రత ప్రభావంతో వాతావరణ అనిశ్చితి నెలకొంది. దీంతో కోస్తా, రాయలసీమలో పలుచోట్ల ఈదురుగాలులు, పిడుగులతో వర్షాలు కురిశాయి.

రానున్న అయిదు రోజులు

ఇదే సమయంలో వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న ఐదు రోజుల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా గంటకు 30 నుంచి 40 కి.మీ.ల వేగంతో బలమైన ఈదురుగాలులు, పిడుగులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఎండ తీవ్రత కొనసాగి పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని అంచనాలు వెల్లడించింది. కాగా, సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని 31 మండలాల్లో తీవ్రంగా, 20 మండలాల్లో మోస్తరుగా వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అటు తెలంగాణలో మరో రెండు రోజులు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

**వరుస వర్షాలు**

ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమ,మంగళవారాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగ రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదు రుగాలులతో కూడిన వర్షాలు కురిసాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశాలున్నాయి. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా నల్లగొండ, వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## తక్కలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలు తెలుసు కున్న మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్....





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 21. సోమవారం తక్కలపల్లి గ్రామంలో ప్రత్యేకమైన కార్యక్రమం జరిగింది. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, సామాజిక కార్యకర్త అయిన మనాలి ఠాకూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను ప్రత్యక్షంగా కలిసి, వారి పరిస్థితుల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ కూలీల సమస్యలను ఓపికగా విన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వారికి అందుతున్న పనులు, వేతనాల చెల్లింపులు, పనిపై ఉన్న సంతృప్తి తదితర అంశాలపై కూలీలతో చర్చ జరిపారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి అవగాహన పొందిన ఆమె, అవసరమైన అన్ని విషయాలను రామగుండం శాసనసభ్యుడైన మక్కాన్ సింగ్ తో చర్చించి, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం గ్రామీణ కుటుంబాలకు జీవనాధారం. దీని ద్వారా ప్రజలకు స్థిరమైన ఆదాయం లభించేలా చూస్తాం,. ఎటువంటి లోపాలు ఎదురైనా వాటిని వెంటనే సరిచేసేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. అదేవిధంగా, మనాలి ఠాకూర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి మరింత అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు కూడా ఆశయప్రకటన చేశారు. వారు గ్రామస్తులతో సన్నిహితంగా మమేకమై, వారి అభిప్రాయాలను స్వీకరించడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించింది. ఈ కార్యక్రమానికి పలువురు గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువత కూడా హాజరయ్యారు. ప్రజలు మనాలి ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. మనాలి ఠాకూర్ పర్యటన గ్రామ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించగా, ఉపాధి హామీ కూలీలకు అండగా నిలబడే నాయకత్వం మళ్లీ ఒకసారి నొక్కి చూపించిందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రైతుకు గౌరవం పెరిగింది....

**రుణమాఫీ, 5వందల బోనస్ తో రైతు కుటుంబాల్లో ఆనందం....- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....**



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 21. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని, సమాజంలో రైతులకు కూడా గౌరవం పెరిగిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. జనగామ లొ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు కు పగడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ప్రస్తుతం నాలుగో సారి కటింగ్లు లేకుండా కొనుగోలు జరుగుతున్నట్టు చెప్పారు. వడ్ల సెంటర్లలో ఇలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు తాను డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తానని, గతంలో బీఆర్ఎస్ పాలనలో కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి,



చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట, ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని, సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని అన్నారు . ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క రామగుండం నియోజకవర్గంలోనే అత్యధికంగా బోనస్ ను రైతులు పొందారని, నియోజకవర్గంలో జనగామ రైతులు ఎక్కువగా ప్రయోజనం పొందారని త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, .కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు.

## అమ్మతనంతో కూడిన ఆదరణ దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సేవలో మరో అంకం




పొదిలి, ( జనం రిపోర్టర్ ) : సహకారానికి సారథ్యం సేవకు నిలిచిన మానవతా కలయికదివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అనేక సేవా కార్యక్రమాలు ఇప్పటికే పలువురికి ఆదరణగా మారాయి. ఈ సేవా ప్రయాణం ప్రేరణగా, ప్రతినెలా దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ శ్రేణిలో అమ్ములు రాజేష్ గారు అందించిన మానవతా సహకారంతో, మరోసారి సేవకు మిన్నైన ఉదయం నిలిచింది. పొదిలి డిపో ఆవరణలో ప్రేమ పంచిన పాదయాత్రడిపో పరిసరాల్లో తిరుగుతున్న అనాధలు, యాచకులు, నిరుపేదలకు భోజన ప్యాకెట్ల పంపిణీ జరగడం కేవలం అన్నదానమే కాదు, ఆదరణతో కూడిన ఆదివారపు ఉదయం. ఆకలి నుండి ఉపశమనం మాత్రమే కాదు %-% ఆత్మకు ఊరట ఇచ్చిన ఘట్టం ఇది. భోజన ప్యాకెట్లలో హృదయాల హత్తుప్రతి ప్యాకెట్ వెనుక ఉండేది కేవలం అన్నం కాదు అమ్ములు రాజేష్ గారు చూపిన దయా భావం, నరసింహారావు గారు, రాధా తదితరులు కలిసి చూపిన ఆప్యాయత. అందరూ కలిసిన ఈ ప్రయత్నం సేవలో స్నేహబంధానికి అద్దం పట్టింది. నిస్వార్థతకు నిలువెత్తు నిదర్శనంపేరు, ప్రతిష్ట కోసం కాదు కేవలం సేవ పట్ల ఉన్న ప్రేమతో ఈ కార్యం సాగడం, మానవతను నిలబెడుతోంది. అందించిన ఒక్క ప్యాకెట్ వెనుక దాగిన హృదయాన్ని ప్రతి స్వీకర్త గుర్తు పెట్టుకున్నాడు. సేవకు ప్రతి దాత స్ఫూర్తి పతి సహకారం మార్పుఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని ఇలాంటివే చేపట్టనున్నదని తెలియజేసింది.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రక్షించండి కష్టజీవుల పాదయాత్రలో జల్లి విల్సన్....



నార్పల : ( జనం రిపోర్టర్ ) : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రక్షించండంలో భాగంగా మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో కష్టజీవుల పాదయాత్రను వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవా ధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ జండా ఊపి ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని పరిరక్షించు కోవడంలో ఉపాధి కూలీల పాత్ర అత్యంత కీలకమని మాజీ శాసనమండలి సభ్యులు, సిపిఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జల్లి విల్సన్ పేర్కొన్నారు. ఉపాధి భృతి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి పనులు కల్పించి వలసలు ఆపాలని సకాలంలో వేతనాలు చెల్లించాలని 200 రోజులు పని దినాలు కల్పించి, రోజువారీ కూలి 700 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ కమ్యూనిస్టులు, ప్రజా సంఘాల ఉద్యమాల ఫలితంగా అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో నాటి భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేశంలోనే ప్రప్రథమంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారన్నారు. ఉపాధి పనులు చేసే ప్రాంతంలో కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని, ప్రతి కూలికి ఉపాధి భృతి సంవత్సరానికి 12,000 చెల్లించాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య, శింగనమల నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి పెద్దయ్య, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మర్రి స్వామి, నార్పల మండల కార్యదర్శి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, కిష్టప్ప, సుబ్రహ్మణ్యం, ఎం నబి రసూల్ సిహెచ్ ప్రభాకర్, ఏఐటీయూసీ రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ కుళ్లాయి స్వామి, శ్రీరాములు, కదిరప్ప, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీకి తరలిన ఉద్యమకారులు...

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 21. పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు హైదరాబాద్ సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సభకు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని,రాష్ట్రం వస్తే ఈ ప్రాంత ప్రజల బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనకకు తిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తేలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని, 250 గజాల ఇంటి సలం, పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద , మధ్యతరగతి ఉద్యమకారులు ఉన్నారని,రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని, కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి, ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. దానికోసం రాష్ట్రంలో ఉన్న మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎంపీలు , ప్రజాప్రతినిధులు అందరు ఉద్యమకారుల సంక్షేమం కోసం ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు నూనె రాజేశం ముదిరాజ్ , బింగి రాజు , బత్తుల శంకర్ , చంద్రకళ , ముద్దమల్ల రమేష్ , గోగుల రాజిరెడ్డి ,కోడూరి రాజా వీర్ గౌడ్ , కదర కళాధర్ రెడ్డి , అనుముల కళావతి , మధ్యల సంజీవ్ ,ప్రతాప్ ,చర్ల పెల్లి సురేష్ గౌడ్ , పద్మ , మూల మల్లేష్ , చింతల తిరుపతి , దామ సదయ్య , గోవుల రాజిరెడ్డి , బండారి సుధాకర్ , కాజీపేట సాంబయ్య , రాజయ్య , శ్రీనివాస్ , మల్లేష్ , దాసరి రామస్వామి , మేరా శంకరయ్య , కందుల అశోక్ , సయ్యద్ ఖాదర్ పషా , ఆలేటి ఎల్లమ్మ , అజిత్ , కన్నాలా , ఎండి కజిత , సంటి నర్సక్క , కాంతాల సమీరెడ్డి , పలకల నరసింహ రెడ్డి , గోవిందుల ఎల్ల స్వామి , అజయ్ ,సంపత్ , సతీష్ , నారాయణ , పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కళాశాలలో పోషణ పక్షోత్సవాలు



అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ) : పోషణ పక్షంలో భాగంగా సోమవారం నాడు అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో పోషణ పక్ష కార్యక్రమాలు చేయడం జరిగింది పోషకాహార లోపం వలన వచ్చే వ్యాధుల గురించి ఎటువంటి పోషకాహారం తీసుకోవాలనే విషయాల మీద వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జే హేమంత్ కుమార్ ఎన్ ఎస్ ఎస్ పి ఓ రాంప్రసాద్,సిడిపిఓ ముత్తమ్మ సూపర్వైజర్ విజయలక్ష్మి రమాదేవి పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఫ్యాకల్టీస్ విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## పాపిడి గూడెంలో పోషణ పక్షం కార్యక్రమాలు -చిన్నారులకి హ్యాండ్ వాష్ పై అవగాహన




అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలోని జమ్మగూడెం సెక్టార్ లోని పాపిడి గూడెం గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులకు చేతులు శుభ్రంపై అవగాహన కల్పించారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు ప్రదర్శన నిర్వహించారు.సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ పోషక ఆహార ప్రాముఖ్యత గురించి వివరించారు. మనకు అందుబాటులో ఉండే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పోషకాలు గురించి తెలిపారు అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించే ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ అంగన్వాడీ టీచర్లు ఉషారాణి. మహాలక్ష్మి. తల్లులు చిన్నారులు తదుపరిలు పాల్గొన్నారు

## గోదావరిఖని ,విచ్చేసి నం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి,



( జనం రిపోర్టర్ ) : కూనమనేని, సాంబశివరావు గారిని కలిసిఘనంగా, సన్మానిస్తూ, ఈ ప్రాంతంలోని సంఘటిత, అసంఘటిత, కార్మిక, వర్గాల సమస్యల, పరిష్కారం కోసం తెలంగాణ, రాష్ట్ర, ముఖ్య మంత్రివర్యులుఅనుముల రేవంత్ రెడ్డి గారితో చర్చించి వెంటనే, పరిష్కరించాలని ,ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్,రామగుండం, నగర కమిటీ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుఅబ్దుల్ కరీం, శనిగారపు చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు

# "భూ భారతి"తో పెండింగ్ భూ సమస్యలకు మోక్షం

### 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

### రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



కరీంనగర్, ( జనం రిపోర్టర్ ) : ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ...గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో తో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ



సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వరి వేయొద్దని హెచ్చరిస్తే తమ ప్రభుత్వం వరిని ప్రోత్సహించడంతోపాటు సన్న వడ్లను పండించే రైతుకు క్వింటాలకు రూ.500 బోనస్ కూడా ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి కుడి, కాల్వ ఎడమ కాలువలో నీటిపారుదల వ్యవస్థకు కృత నిశ్చయంతో ఉన్నామని తెలిపారు. నారాయణపూర్ జలాశయ పరిధిలో భూమి కోల్పోయిన వారికి త్వరలో నష్టపరిహారం జమ అవుతుందని అన్నారు. ప్రజల, రైతుల సంక్షేమ తమ ప్రభుత్వ ధ్యేయంగా చెప్పారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ....

ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. తాను నిధుల్లో చేరేటప్పుడు 11 వేల భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్లో ఉండేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవోలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను విభజించడం వల్ల ప్రస్తుతం 2300 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుందని అన్నారు. రెండింతల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్,తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు ని కలిసి ఘనంగా సన్మానించిన,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగారపు చంద్రశేఖర్.....

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 21.సోమవారం గోదావరిఖని విచ్చేసిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని, సాంబశివరావు ని కలిసి ఘనంగా సన్మానిస్తూ, ఈ ప్రాంతంలోని సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిఅనుముల రేవంత్ రెడ్డి తో చర్చించి, వెంటనే పరిష్కరించాలని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఏఐటీయూసీరామగుండం నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగారపు చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.



## వైసీపీ కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తలు దాడి

అనంతపురం జిల్లా: ( జనం రిపోర్టర్ ) : శింగణమల మండలం లోలూరు గ్రామంలో టీడీపీ నాయకులు అక్రమంగా తరలిస్తున్న మట్టి. అడ్డుకునేందుకు వెళ్లిన వైసీపీ కార్యకర్త అంజన్ రెడ్డి పై టీడీపీ నాయకులు రాడ్డుతో దాడి.అంజన్ రెడ్డి తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలింపు.

## అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లికి లొద్దికి ప్రత్యేక పూజలు....





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 21.రేణుక ఎల్లమ్మ తల్లికి శనివారం రాత్రి, గోదావరిఖని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు వారి వారి స్వగృహాలలో రేణుక ఎల్లమ్మ తల్లికి జమదగ్నికి పతిమలకు, స్వాగతం పలికారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి వారి వారి ఇంటి ముందు ఏర్పాటుచేసిన లొద్దికి ,ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే కాజీపేట లింగన్న, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, తెలంగాణ స్టేట్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి , సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రేణుక ఎల్లమ్మ తల్లికి జమదగ్ని కి చీరె సారెలు, కుటుంబ సమేతంగా అందజేశారు. లొద్దికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కాసిపేట లింగయ్య ఇంటి నుండి మొదలైన పూజా కార్యక్రమాలు స్వాగత సత్కారాలు, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి ఇంటి వద్ద నుండి సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు ఇంటి వద్ద, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ ఇంటి వద్ద, నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ఇంటి వద్ద వరకు సాగింది. రేణుక ఎల్లమ్మ ప్రతిమను వంగ శ్రీనివాస్ గౌడ్ దంపతులతో రేణుక ఎల్లమ్మ తల్లి కమిటీ వారు వెంట తీసుకురాగా, రేణుక ఎల్లమ్మ తల్లికి ఘన స్వాగతం పలికారు. వారి వారి ఇంటి వద్ద రేణుక ఎల్లమ్మ తల్లి మాతకు, లొద్దికి ఘనంగా పూజలు నిర్వహించారు.రేణుక ఎల్లమ్మ మాత ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు హనుమంత్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్ తో పాటు పలువురు గౌడ సొసైటీ రేణుక ఎల్లమ్మ మాత దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మే డే పురస్కరించుకొని అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ ట్రోఫీ పోటీలు





మాధవధార ( జనం రిపోర్టర్ ) : మే డే పురస్కరించుకొని మాధవధార యువత ఆధ్వర్యంలో క్రికెట్ ట్రోఫీ కార్యక్రమంను జింక్ మైదానంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 50వ వార్డు టీడీపీ అధ్యక్షులు,టీడీపీ పార్లమెంటరి నియోజకవర్గం అధికార ప్రతినిది సనపల వరప్రసాద్ ట్రోఫీని ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని బ్యాట్ పట్టుకొని క్రీడాకారులను అలరించారు.అనంతరం మహిళ నాయకురాలు కంచరాణ శ్యామల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ 10వేలు రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని, క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తామని, శరీరం ధృఢంగా మారుతుందన్నారు.

## గుంటూరు పట్టణం శంకర్ విలాస్ ఆర్ఓబి భాదితులకు చెక్కు ల పంపిణి



గుంటూరు( ( జనం రిపోర్టర్ ) : గుంటూరు పట్టణం శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనుల్లో భాగంగా సోమవారం ఉదయం 10:30 గంటలకు శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ ప్రభావిత భవనాల్లో నష్ట పోయిన భవనాలకు సంబందించిన 21 మందికి జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నష్ట పరిహార చెక్ ల పంపిణీ కార్యక్రమం కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఐఏఎస్, నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు చెక్కులు పంపిణీ చేసి అనంతరం మీడియా తో మాట్లాడటం జరిగింది...

# ప్రణాళిక బద్ధంగా యువ వికాసం లక్ష్యాల కేటాయింపు చేయాలి.....

### ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి....లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు.... -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: ఏప్రిల్ 21.రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామాలకు లక్ష్యాల కేటాయింపు ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసం పై, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువత యువకులు ఆత్మగౌరవంతో జీవించేలా ఈ పథకాన్ని రూపొందించామని అన్నారు. బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు యువకులకు అవసరమైన గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బ్యాంకర్లు రాజీవ్ వివో వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అనర్హుల దరఖాస్తులను తిరస్కరించిన తర్వాత ఆమోదయోగ్యమైన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనారిటీ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యువ వికాసం యూనిట్ తుది లక్ష్యాల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. ఏప్రిల్ 23 లోపు బ్యాంకర్లు, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా దరఖాస్తులను పరిశీలించి సిబిల్ స్కోర్ , గతంలో ఎన్.పి.ఏ ఉందా వంటి ప్రమాణాలు పరిశీలించి అనర్హుల దరఖాస్తులు తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100% సబ్సిడీ, లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ, 2 లక్షల వరకు 80% సబ్సిడీ, 4 లక్షల వరకు 70% సబ్సిడీ తో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 14 వరకు వచ్చిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను మండలాల వారిగా, మున్సిపాలిటీలలో ప్రత్యేక బృందాలను బ్యాంకర్లతో కలిసి ఏర్పాటు చేసి స్క్రూటినీ చేయాలని , అర్హుల జాబితాను కేటగిరీల వారీగా ఎంపిక చేసి జిల్లాకు పంపాలని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆమోదంతో తుది జాబితా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 30 వరకు మండలం స్థాయిలో విచారణ పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం సంబంధించి అందించిన సర్టిఫికెట్లు సరిగా ఉన్నాయో లేవో తహసిల్దార్ పరిశీలించాలని, అభ్యర్థి దరఖాస్తు చేసుకున్న యూనిట్, లాభసాటిగా నడిపి ఎందుకు గల అవకాశాలు వంటి అంశాలను ఎంపిడిఓ పరిశీలించాలని అన్నారు.దరఖాస్తుల స్క్రుటిని తరువాత పథకానికి ఒక దరఖాస్తు ఎందుకు ఎంపిక చేస్తున్నాం, మరొకరి దరఖాస్తు ఎందుకు తిరస్కరిస్తున్నామో కారణాలు తెలియజేస్తూ జిల్లా కమిటీకి పంపాలని కలెక్టర్ తెలిపారు. ఒక గ్రామంలో ఒకే రకమైన యూనిట్లు స్థాపించకుండా జాగ్రత్తలు పాటించాలని, లాభదాయక యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ శ్రీ చైతన్య విద్యార్థులకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రశంసలు..



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ ( జనం రిపోర్టర్ ) : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు నందిగామ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు .ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిమ కనబర్చడంతో వారిని తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంతో కలసి ప్రశంసించారు .ఇందుకు గాను జాతీయ స్థాయిలో గ్రాండ్ బహుమతి లాప్టాప్ (1) మొదటి బహుమతి ట్యాబు(1), మూడవ బహుమతి స్మార్ట్ వాచ్(3) నాలుగోవ బహుమతి స్కూల్ బ్యాగ్ (5)ఐదవ బహుమతి మరియు కన్సోలేషన్(57) బహుమతులు గెలుచుకున్నారు .వీరికి బహుమతులు ప్రధానం చేస్తూ శ్రీ చైతన్య మేనేజ్మెంట్ విద్యార్థులను శారీరక,మానిసిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేసే దిశగా ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో ముందస్తు బడిబాట కార్యక్రమం



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమంలో సోమవారం అధికారులు తహసిల్దార్ రవికుమార్ ఎంఈఓ భాస్కర్ సింగ్ , విడుదల చేశారు.స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణవేణి ఏఎస్ఐ జమీర్ టీఎస్ హెచ్ఎం మీన ,ఉపాధ్యాయులు జ్యోత్స్న ,భానుప్రియ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ సి ఆర్ పి స్వామి,శ్రీను ఈ కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల ఇళ్లను సందర్శించి బడి ఈడు పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను మా పాఠశాలకు పంపవలసిందిగా మోటివేట్ చేయడం జరిగింది. మా పాఠశాల ప్రత్యేకతలు, పాఠశాలలో జరిగిన వివిధ కార్యక్రమాల గురించి కరపత్రికలు పంచడం జరిగింది. విద్యార్థుల వివరాలు సేకరించడం జరిగింది.

## ఉన్నం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



ఎన్టీఆర్ జిల్లా,చందర్లపాడు మండలం, ఏప్రిల్ 21 ( జనం రిపోర్టర్ ) : : ఏటూరు గ్రామం నందు సోమవారం నాడు ఉన్నం నాగేశ్వరరావు పెద్దకర్మ కార్యక్రమమునకు కూటమి నేతలతో కలిసి హాజరై వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

## అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించం.. : అర్జీల పరిష్కారంలో జవాబుదారితనం అవసరం..

### జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 162 అర్జీలు: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



,ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఏప్రిల్ 21 ( జనం రిపోర్టర్ ) : : అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించబోమని జవాబుదారితనంతో ఆర్జీలను పరిష్కరించాలన్న ప్రభుత్వ లక్ష్యాలను నేరవేర్చేందుకు అధికారులు కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రజల నుంచి 162 అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రిజలు వారి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం లభిస్తుందనే ఆశతో ఎండలను సైతం లెక్కచేయక సుదీర ప్రాంతాల నుండి వచ్చి సమస్యలపై ఆర్జీలను సమర్పిస్తున్నారన్నారు. వారి ఆశలను ఒమ్ము చేయకుండా జవాబుదారితనంతో అర్జీలను పరిష్కరించాలన్న ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదని అర్జీదారులు సంతృప్తి చేందేలా సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 63, పోలీస్ శాఖకు 26, పురపాలక పట్టణాభివృద్ధి శాఖకు 14, సర్వే 8, విద్య 7, ఉపాధి కల్పన 6, పంచాయతీరాజ్ 4, వైద్య 4, విద్యుత్ 3, జలవనరులు 3, ఆర్‌డబ్ల్యుఎస్ 3, బిసి వెల్ఫేర్ 3, పౌరసరఫరాలు3, దేవాదాయ 2, మార్కెటింగ్ 2, రిజిస్టేషన్ 2, హౌసింగ్, స్కిల్ దవలంప్‌మెంట్, విభిన్న ప్రతిభావంతులు, ఎక్సైజ్, మెప్మా, వ్యవసాయం, కోఆపరేటివ్, కార్మిక శాఖలకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 162 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. అర్జీల స్వీకరణలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏ ఎన్ వి నాంచార రావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్దేశించిన వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయించాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల వ్యవసాయ అధికారి అరవింద్, పిఎసిఎస్ సీఈవో నరేష్ అన్నారు. సోమవారం అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని విద్యుత్ సబ్స్టేషన్ వద్ద ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల దగ్గర ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించేందుకు ఇప్పటికే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని అక్కడే రైతులు వడ్లను విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మహంకాళి విష్ణు, తిరుమలేష్, రాకేష్ గౌడ్ బాలరాజు ప్రకాశం, శ్యాం కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ కు మూడు అర్జీలు నమోదు

రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా సమస్యల వ్యక్తి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డిఓ రామలక్ష్మి పూజ చేశారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, రేపల్లె నందు ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు తెలియజేస్తూ 1. రేపల్లె మండలం, నెల్లూరు గ్రామం నుండి దివి హరికృష్ణ అనువారు వారి ఇంటి స్థలము ఆక్రమణ జరిగినదని , ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. నిజాంపట్నం మండలం ప్రజ్ఞం గ్రామమునకు చెందిన స్వామి సుబ్రహ్మణ్యం అను వారు వారికి చెందిన ఇంటిని వేసినా స్థలము నందు సిసి రోడ్డు నిర్మాణం జరిగినదని కావున నిర్మాణమునకు నష్టపరిహారము మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామమునకు చెందిన షేక్ జిలాని అనువారు వారికి అడవులదీవి గ్రామం నందు చెందిన భూమికి ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ సదరు కార్యక్రమంనకు మొత్తం మూడు ఫిర్యాదులు వచ్చినవని తెలియపరచినారు . వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పంపి తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారులు పాల్గొన్నారు

## వసతి వాడలో పోషన్ పక్వాడా కార్యక్రమం.





పొన్నూరు ఏప్రిల్ 21. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని వసతివాడ అంగన్వాడి కేంద్రంలో సోమవారం పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ శ్యామల నేతృత్వం లో పోషన్ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్యామల మాట్లాడుతూ తల్లులు, గర్భిణీలలో రక్తహీనత నివారించేందుకు పాలు, గుడ్లు, ఆకుకూరల లతో పాటు చిరుధాన్యాలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రంలోని చిన్నారులకు బరువులు ,ఎత్తులు పరీక్షించి సమతుల్యక పోషక ఆహారం తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఉచితంగా అందిస్తున్న ఆహారమును తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. తల్లులకు గర్భిణీలకు వచ్చు వ్యాధులపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా బిడ్డలు పుడతారని అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించి రోగ నిరోధక శక్తిని పెంచాలని వివరించారు. పోషన్ పక్వాడా కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో మహిళలకు మరింత భద్రత..
## సైబర్ నేరాలకు 1930 టోల్ ఫ్రీ తో అడ్డుకట్ట..
## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఏప్రిల్ 21 ( జనం రిపోర్టర్ ) : : మహిళా భద్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో 'శక్తి' యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని 1930 టోల్ ఫ్రీతో సైబర్‌నేరాలకు అడ్డుకట్ట వేసి నేరాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.మహిళల భద్రత కొరకు రూపొందించిన శక్తి యాప్, సైబర్ నేరాల నివారణకు అందుబాటులోకి తీసుకువచ్చిన 1930 టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ శక్తి యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. శక్తి యాప్ సహాయంతో మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో పోలీస్‌ల సహాయం కోరవచ్చునని మహిళల జోలికొచ్చే వారికి తగిన బుద్ధి చెపేందుకు శక్తి యాప్ ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు.
ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్ దీనికి భద్రతాపరమైన ఫీచర్లను జోడిరచి రూపొందించిన శక్తి యాప్ మహిళలకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యాప్ లో వన్ టచ్ బటన్ క్లిక్ చేస్తే పోలీసులు వెంటనే అప్రమత్తమై సంబంధిత ప్రదేశాన్ని గుర్తించి అక్కడికి చేరుకుంటారన్నారు. దీనిలో లైవ్ ట్రాకింగ్ అండ్ ఎవిడెన్స్ షేరింగ్ కాలర్ లొకేషన్ ద్వారా ఆడియో, వీడియో కంట్రోల్ రూమ్ కు పంపబడుతుంది. తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందిస్తారన్నారు. యాప్‌లో ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్ట్ చేయడం, అక్రమ కార్యకలాపాల గురించి రిపోర్టు చేయడం, పోలీసు అధికారుల వివరాలు, వారి మొబైల్ నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్, భద్రతతో కూడి ప్రయాణం, అత్యవసర కాంట్రాక్ట్ నంబర్స్ వంటి అత్యాధునిక ఫీచర్స్‌ను ఈ యాప్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. శక్తి యాప్‌ను మొబైల్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకునేలా మహిళలను చైతన్యవంతులు చేయాలని సూచించారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్లు అనేక ఆశ చూపి డబ్బులు కోసం వల వేస్తారన్నారు. డిజిటలైజేషన్ యుగంలో ఆన్లైన్ బ్యాంకింగ్ అవసరాలతో పాటు సైబర్ మోసాల ముప్పు కూడా పెరిగింది అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లు భావిస్తే 1930 నెంబర్ కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరు బ్యాంక్ ఖాతాలో నుంచి అయినా డిజిటల్ వాలెట్లు క్రెడిట్ డెబిట్ కార్డుల ద్వారా మోసపూరితంగా నగదు బదిలీనట్లు తెలిస్తే హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలన్నారు. అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్లో మాట్లాడి, ఏదైనా స్కీం గురించి వివరాలు అడిగిన వెంటనే మోసపోకుండా సైబర్ నేరగాళ్ల పన్నాగంగా గుర్తించి తక్షణమే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేసేలా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డా. జి లక్ష్మీశ సూచించారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్‌వో యం. లక్ష్మీ నరసింహం, డిఆర్‌డిఏ పిడి ఎఎన్‌వి నాంచారరావు, సిసిఆర్‌బి సిఐ కెవి కృష్ణ కుమార్, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## కుక్కల దాడిలో గాయపడిన విద్యార్థి పట్టించుకోని గ్రామ కార్యదర్శి



రంగారెడ్డి జిల్లా జనం న్యూస్ ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : విచ్చలవిడిగా కుక్కలు జనాలపై స్వైర విహారం చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆదివారం రాత్రి మహమ్మద్ హామీద్ ఐదో తరగతి రేవతి స్కూల్ విద్యార్థి తీవ్ర రక్త గాయాలకు గురైన సంఘటన శంకర్పల్లి మండల్ పరిధిలోని దొంతన్ పల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా శంకర్పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శికి విద్యార్థి తండ్రి మహమ్మద్ ఖాదర్ ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని తనకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది అన్నారు. విద్యార్థి ఒంటిపై కనిపిస్తున్న రక్త గాయం చేస్తుంటే అదృష్టవశాత్తు ప్రాణగండం తప్పినట్లు అర్థమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుండి కూడా ఇలాంటి సంఘటనలు హైదరాబాదులో జరుగుతున్నాయని టీవీలో పత్రికలు కూడా చూపిస్తున్న విషయాన్ని నరేష్ కుమార్ గుర్తు చేశారు. కాబట్టి వెంటనే కార్యదర్శి ఎంపీడీవో, ఎమ్మార్వో, స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నరేష్ కుమార్ సూచించారు.



# ఎన్టీపీసీ మిలినియం హాల్ లో ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాల డివిజన్ల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం విషయంలో సంబంధిత అధికారులతో సమావేశం.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 21.ఈ సమావేశంలో ఎన్టిపిసి ఏజీఎం సికథర్, ఆర్ ఎఫ్ సి ఎల్ హెచ్ ఆర్ సోమనాథ్ , ఆర్డీఓ గంగయ్య , రామగుండం ఇన్చార్జ్ ఎంఆర్ఓ ఈశ్వర్ ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్టిపిసి సంబంధిత అధికారులు ఉన్నారు.ప్రభావిత గ్రామాల డివిజన్ల సమస్యలు తెలుసుకొని ఈ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గం లో, దేశంలో ఈ ప్రాంతంలో లేనంత గా 73,000 ఎకరాల ప్రజల భూమిని శ్రామిక అవసరాలకు ప్రభుత్వం రంగ సంస్థల ఏర్పాటుకు సేకరించారని, వేల కుటుంబాలు ఉపాధి ఉద్యమ భూముల ఆదరం కోల్పోయారు అని అన్నారు.ఎన్టిపిసిలో భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని, ఎన్టిపిసి ప్లాంట్ లో పనిచేసే ప్రతి కార్మికుని కుటుంబాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా, ఎన్టిపిసి ద్వారా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని, అందులో సిటీ స్కానింగ్ నుండి మొదలు పెడితే ఎమ్మారై స్కానింగ్ కూడా ప్రతి వైద్యం జరిగే విధంగా చూడాలి.భూ నిర్వాసితులు



కాలుష్యం బారిన పడి ఉపాధి కోల్పోయిన ఈ ప్రాంత ప్రజలకు సౌకర్యాలు, నిరుద్యోగత యువతకు ఉపాధి కల్పించాల్సిన ఎన్టిపిసి అధికారుల పైన ఉంది. కాలుష్యం సవరణకు చెట్ల పెంపడం లక్షలలో చేపట్టామని చెప్తూ ఉంటారు, కానీ ఎన్ని లక్షల చెట్లు పెడితే ఈ ప్రాంత అందమైన ప్రాంతంగా ఉండేది అని అన్నారు.కాలుష్యం నివారణకు చెట్లు పెంచాలి అన్నారు, కుందన పెల్లి గ్రామం మధ్య కాలుష్యం నుండి కాపాడడానికి చెట్లను పెంచాలి అని అధికారులను ఆదేశించారు.ఈ ప్రాంతంలోని ప్రభుత్వం పాఠశాలలను దత్తత తీసుకొని క్లాస్ రూమ్ల నిర్మాణ, సౌకర్యాలు కల్పన వెంబడి చేయించాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ నుండి సెమిస్కిల్ ,సెమిస్కిల్ నుండి స్కిల్ అప్డేట్ చేయాలి, కాంట్రాక్ట్ కార్మికులకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలి, ఎన్టిపిసి చుట్టుపక్కల ఉన్న ప్రవహిత ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజ్, సోలార్ లైట్లు, మెయిన్ రోడ్డు రెండు వైపులా సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి, ఎన్టిపిసి పొల్యూషన్ వల్ల రామగుండం నియోజవర్గంలో ప్రజల ప్రాణాలు పోతున్నాయి, పొల్యూషను ఆపే ప్రయత్నం పూర్తిస్థాయిలో ఎన్టిపిసి అధికారులు చేయాలని అన్నారు.ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత ప్రాంతాల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి ప్రవాహిత ప్రాంత నాయకులు, ప్రజల సమస్యలు విని ఆర్ఎస్ఎల్ అధికారులు తో ఎమ్మెల్యే మాట్లాడుతూ, వీర్లపల్లి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలి, వారిని తరలిస్తూ స్థలం, ఇల్లు కట్టించే బాధ్యత ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు తీసుకోవాలి, ఎలకలపల్లి గేట్లు తొలగించి ప్రజలకు రవణకు ఇబ్బంది లేకుండా చూడాలి,ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రవాహిత ప్రాంత ప్రజల కోసం హాస్పిటల్ సౌకర్యం కల్పించాలి, కాలుష్యం బారిన పడుతున్న పశువుల కోసం వెంటనే హాస్పిటల్ నిర్వించాలని కోరారు.ఓపెన్ జిమ్ నిర్మాణం కొరకు విజ్ఞప్తి చేశారు, శాంతినగర్ 38వ. డివిజన్ ఎన్టిపిసి ఆష్ నుండి వచ్చే కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి, గేట్ నుండి గుంటూరుపల్లి వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలి అని ఆర్ఎస్ఎల్ అధికారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు.ఆర్ ఎఫ్ సి ఎల్ యజమాన్యం ప్రవహిత ప్రాంతాల్లో రోడ్స్, డ్రైనేజ్ ,విధి దీపాలు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ సమావేశ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు, అదేవిధంగా ఎన్టిపిసి ప్రవహిత ప్రాంత నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ భూమి దినోత్సవం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ,చెరుకుపల్లి నేడు భూమి దినోత్సవం 2025 ను ఉత్సాహంగా నిర్వహించింది. విద్యార్థులలో మరియు సమాజంలో పర్యావరణ స్పృహ మరియు బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో అనేక విద్యా మరియు ఆసక్తికరమైన కార్యక్రమాలను నిర్వహించింది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించబడింది, ప్రతి తరగతి పచ్చని భవిష్యత్తుకు తమ నిబద్ధతను సూచిస్తూ మొక్కలు నాటింది.విద్యార్థులు చెరుకుపల్లి,బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో "గ్రీన్ పరేడ్"ను ఉత్సాహంగా నిర్వహించారు,ఆ యా పట్టణాల్లో పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు మరియు కలెక్టర్, లను కలిసి వారికి మొక్కలను అందజేశారు. నీటి సంరక్షణపై దృష్టి సారించి, బాధ్యతాయుతమైన నీటి వినియోగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు నీటిని ఆదా చేసే పద్ధతులపై తమ సహచరులు మరియు స్థానిక సమాజానికి అవగాహన కల్పించడానికి సమాచార పోస్టర్‌లు రూపొందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఏడుకొండలు రెడ్డి గారు, వందన శర్మ గారు, సుభాష్ చంద్ర బోస్ గారు,శివ ప్రసాద్ గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేటి నుంచి ఆమరణదీక్ష చేపడుతున్నట్టు ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు, సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ లు తెలిపారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పట్ల అధికారుల వేధింపులు నశించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించాలని, మహిళలను వేధింపులకు గురి చేస్తున్న అధికారుల చర్యలు ఖండించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ అనేకసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆరోపించారు. అధికారుల వేధింపులకు తాళలేక కార్మికులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నుంచి కార్మికులు తమ విధులను బహిష్కరిస్తారని చెప్పారు, కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని నాగాంజనేయులు హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కార్మికులు ఐక్యంగా పోరాడుతూ ఆమరణ నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, కార్మికులు రామకృష్ణ, వేణు, కుసుమ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ - మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన వికారాబాద్ డి సి ఓ సాయిలత..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ ప్రభుత్వం గురుకులాల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫోన్ - మిత్ర' కార్యక్రమాన్ని ఈరోజు వికారాబాద్ జిల్లా కొత్తగడి గురుకుల బాలికల పాఠశాలలో కళాశాల ప్రిన్సిపాల్ కె. సాయి లత ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు వారి తల్లి దండ్రులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఇంత చక్కటి అవకాశాన్ని అందించినందుకు పిల్లలు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కి,సెక్రటరీ అలుగు వర్షిణి కి మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ధన్యవాదాలు తెలిపారు.



: మండల స్థాయి రిసోర్స్ పర్సన్ గా దరఖాస్తు చేసుకునే వలెను..

# వికారాబాద్ జిల్లా కలెక్టర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా లో సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ గా మండల స్థాయి మరియు జిల్లాస్థాయిలో ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడానికి గాను ఆసక్తిగల ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు కోరడమైనది. మండల స్థాయిలో ప్రతి మండలం నుండి 8 మంది (తెలుగు 2, %జుఝా% 2, ఇంగ్లీష్ 2, మ్యాథ్స్ 2 )మండల్ రిసోర్స్ పర్సన్స్ గా మరియు డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ గా 10మంది తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం కి (తెలుగు 2, %జుఝా% 2, ఇంగ్లీష్ 2, మ్యాథ్స్ 2 , స్పెషల్ ఎడ్యుకేషన్ 2 ) సంబంధించిన వారు, ఉర్దూ మీడియం ప్రైమరీ స్కూల్ టీచర్స్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ గా 4 మంది (ఉర్దూ రెండు, ఒకటి మ్యాథ్స్, ఒకటి )ఉన్నత పాఠశాలకు సంబంధించి 36 మంది ( తెలుగు 4, హిందీ 4, ఇంగ్లీష్ 4, మ్యాథ్స్ 4, ఫిజికల్ సైన్స్ 4, బయోలాజికల్ సైన్స్ 4, సోషల్ 4, ఫిజికల్ ఎడ్యుకేషన్ 4 , స్పెషల్ ఎడ్యుకేషన్ 4 )అదేవిధంగా 10 మంది ఉర్దూ మీడియం లో డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ గా సబ్జెక్టుల వారిగా (ఉర్దూ 2, మ్యాథ్స్ 2, ఫిజికల్ సైన్స్ 2, బయోలాజికల్ సైన్స్ 2, సోషల్ 2)ప్రధానోపాధ్యాయులు ట్రైనింగ్ ప్రోగ్రామ్ కొరకు ఎల్ ఎఫ్ ఎల్ 4, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు 4 అవసరం ఉన్నది కావున ఆసక్తిగల ప్రధానోపాధ్యాయులు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు , స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తు చేయడానికి ప్రారంభ తేదీ: 22.04.2025 పూర్తిచేసిన దరఖాస్తులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించడానికి చివరి తేదీ: 24.04.2025.జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సమర్పించబడిన దరఖాస్తులను జిల్లాస్థాయి కమిటీ చేత పరిశీలించి జిల్లా రిసోర్స్ పర్సన్స్గా ఎంపికైన వారిని ప్రకటించే తేదీ: 28.10.2025.చివరగా జిల్లా స్థాయిలో మరియు మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్ గా ఎంపికైన వారి జాబితాను కి పడానికి చివరి తేదీ: 30.04.2025.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఇంటర్వ్యూ మరియు డెమో ద్వారా జిల్లాస్థాయి కమిటీ ఎంపిక చేస్తారు.

## దొరగుట్ట గిరిజన గ్రామంలో దోమల నివారణ మందు పిచికారీ



ఎటపాక (జనం రిపోర్టర్) : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలంలోని దొర గుట్ట గ్రామంమొదటి విడత దోమల నిర్మూలన కార్యక్రమం (ఇండోర్ రెసిడ్యూల్ స్ప్రే) పిచికారి కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీ గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దొరగుట్ట గిరిజన గ్రామంలో దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని గౌరీదేవిపేట పి హెచ్ సి వైద్యులు డా.దేవినాగ్,డా.శ్రీదేవి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ..దోమల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలను కోరారు.దోమలు కుట్టకుండా,పుట్టకుండా జాగ్రత్తలు ప్రజలు తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. నివాస ప్రాంతాలు,పశువుల పాకల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలన్నారు.ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా చూడాలని ,మురుగునీరు నిల్వ ఉండకుండా చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్.వి ఎన్ లక్ష్మి ,హెల్త్ అసిస్టెట్స్ శ్రీను, వెంకటేష్,ఏఎన్ఎం హేమలత, ఎం టి ఎస్ ,ఆశా ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : వికారాబాద్ కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 140 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు , , భూ సర్వే ,



గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుదీర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మోమిన్ పెట్ (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా లోని మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రజల భూ సమస్యలు పరిష్కరించినట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారని ఆ దిశగా పని చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైతులు సమస్యలను తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయల్లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వసతి గృహంలో చేపట్టిన మరమ్మతుల పనులను కలెక్టర్ పరిశీలించారు. సామాగ్రి నిల్వ గదిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి నాణ్యత పై వసతి గృహ సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు.అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ జిల్లా క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా జనరల్ సెక్రటరీ జీవీరామిరెడ్డి



ఎటపాక(జనం రిపోర్టర్) : ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు, మాస్టర్ టీం ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు ( రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్) మాస్టర్ 4 క్యాటగిరిలో 83 కేజీ విభాగంలో 60 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం చాంపియన్షిప్ కూడా కైవసం చేసుకుంది. అలాగే ఈనెల 18 19 తారీకులలో హైదరాబాదులో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 66 కేజీల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, మాస్టర్ 2 విభాగంలో 93 కేజీ కేటగిరీలో భవాని శంకర్ కు రజిత పతకం, ఎం రంగారావుకు మాస్టర్ 2 విభాగంలో 105 కేటగిరీలో బంగారు పతకం సాధించినట్లు జిల్లా జనరల్ సెక్రటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ తన కార్యాలయంలో ఈరోజు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకు మంచి పేరు తెస్తున్న క్రీడాకారులను మరియు జిమ్ కోచ్ లను జిల్లా అసోసియేషన్ సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, డివి శంకర్రావు, ఎం రంగారావు, భవాని శంకర్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో హసన్ పర్తి అభివృద్ధి కమిటీ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : హసన్ పర్తి అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి జన్ను కిషన్ కన్వీనర్ పెద్దమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజావాణి యందు వరంగల్ నగర కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది హసన్ పర్తి ఎమ్మార్వో ఆఫీస్ నుండి ఎల్లాపూర్ బ్రిడ్జి వరకు రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పాటు డివైడర్ ఏర్పాటు చేయాలని రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఈ మధ్య జరిగిన వరస సంఘటనలలో పదుల సంఖ్యలో ప్రయాణికుల మరణాలు సంభవించాయని తక్షణమే రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరడంతో పాటు హసన్ పర్తి పెద్ద పట్టణమని ఒకటవ డివిజన్ మరియు 66 వ డివిజన్ యందు విస్తరించి ఉందని అత్యధిక జనాభా కలిగి ఉన్న పట్టణానికి ఉమ్మడి స్మశాన వాటిక లేదని దానితో ప్రజలు రోడ్డు ప్రక్కన శవ దహనాలు చేస్తున్నారని ఇది చాలా ఇబ్బందికరంగా ఉందని గతంలో చాలాసార్లు నగర కార్పొరేషన్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అయినా అభివృద్ధి పనులు జరగడంలేదని తెలియజేస్తూ తక్షణమే ఉమ్మడి స్మశాన వాటికకు సంబంధించి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కోశాధికారి జనగాం ప్రశాంత్, ఉపాధ్యక్షులు పెద్దమ్మ క్రాంతి కుమార్,కార్యదర్శి పెద్దమ్మ ప్రశాంత్, సభ్యుడు కర్ణకంటి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పట్టణం లో పారిశుధ్య కార్మికుల కు ఉద్యోగ అవకాశం




గుంటూరు(జనం రిపోర్టర్) : గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు చేయడానికి రోజువారీ వేతనంపై కార్మికులు అవసరమని, ఆసక్తి కల్గిన వారు గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాల్ సెంటర్ లో నేరుగా లేదా 08632345103 కి కాల్ చేసి తమ వివరాలు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా నగరాన్ని స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దుకోవాడానికి ప్రస్తుతం ఉన్న కార్మికులకు అదనంగా కార్మికులు అవసరమన్నారు. కనుక రోజువారీ వేతనంపై కేటాయించిన ప్రాంతాల్లో కేటాయించిన పారిశుధ్య పనులు చేయడానికి ఆసక్తి ఉన్నవారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

## భారత రాజ్యాంగ విలువలు కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల. రఘుపతి రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : కోట్ పల్లి (జనం రిపోర్టర్) : వికారాబాద్ నియోజకవర్గం లోని కోట్ పల్లి మండల కేంద్రంలొ తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ అనే కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ కోట్ పల్లి మండల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి, వికారాబాద్ అసెంబ్లీ ఎల్డిఎం కోఆర్డినేటర్ చామల. రఘుపతి రెడ్డి ఈ సందర్భంగా త్వరలో మండలం లోని అన్నీ గ్రామాల పరిధిలో పర్యటించి రాజ్యాంగం పై ప్రజలకు పూర్తి అవగాహనా కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టత్మకంగా చెపట్టిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలనీ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం. ప్రసాద్ కుమార్ ఆదేశించరని నాయకులకు తెలిపారు ఈ సందర్భంగా నాయకులు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమన్ని త్వరలో పెద్ద ఎత్తున చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలొ కోట్ పల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి.... పెద్దపల్లి నియోజకవర్గంలో నుంచి పదివేల మంది తరలింపు... పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి...



రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 21. ఈనెల 27న. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ సభ ను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన రజతోత్సవ సభ పోస్టర్ను సోమవారం ఆవిష్కరించి, మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గం నుండి సుమారు పదివేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బీఆర్ఎస్ పార్టీ, అనాటి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25వ. సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఈ సభను తెలంగాణ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో నిర్వహిస్తున్నామన్నారు.ఈ సభ యావత్ తెలంగాణ చరిత్రలోనే అత్యంత గొప్ప సభ కానున్నదని ఆయన వెల్లడించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి, ప్రజల్లో ఒక ఉత్సాహాన్ని రేకెత్తించడానికి, ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతొందని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా పార్టీ ఏర్పడి 25వ. సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా ఈ సభను గొప్పగా నిర్వహించుకోవడానికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి లక్షలాదిగా, వారికి వారే సొంతంగా వారికి వారే సొంతంగా ప్రజలు తరలి రావడానికి ఉన్నారన్నారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి దాదాపుగా పదివేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు, అదేవిధంగా ఆయా



గ్రామాలకు ఇన్చార్జిలను, వాహనాల వారిగా కూడా ఏర్పాటు చేయడం జరిగిందనీ, పెద్ద ఎత్తున గ్రామాల నుండి ఉత్సాహంగా సభకు వెళ్లడానికి ప్రతి ఒక్కరూ సిద్ధమవుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారికి వారే ఉత్సాహంతో రజతో సభకు వెళ్లడానికి ముందుకు వస్తున్నారనీ పేర్కొన్నారు. ఒక జాతరకు అలాగే ఒక తీర్థానికి వెళ్లేవారు లాగా బీ ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ కార్యక్రమానికి వెళ్లడానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు ఉత్సాహంగా ఉన్నారన్నారు.ఈ సభ మన ఆత్మగౌరవ పండుగ అని , తెలంగాణ బిడ్డల పండుగ అని, రజతోత్సవ సభ అంటేనే ఇది మన అందరికీ గుర్తింపు ఇచ్చే సభ కాబట్టి, అందరం తప్పకుండా ఒక క్రమశిక్షణతో ఒక పద్ధతిగా వెళ్లి ఆ సభలో మనము హాజరై మన ప్రియతమ నాయకులు చెప్పే మాటలను విని, క్షేమంగా గ్రామానికి వచ్చి, పార్టీ అధినేత కెసిఆర్ చెప్పిన మాటలను ప్రజలందరితోని మాట్లాడుతూ చర్చ పెడుతూ ప్రజలందరిలో ఉత్సాహాన్ని నింపేందుకు, వాస్తవాలను తెలియజేసేందుకు ముందుండాలన్నారు. కార్యకర్తలు, నాయకులు, తెలంగాణ బిడ్డలందరూ సంతోషంగా వెళ్లి సభను విజయవంతం చేయాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 140 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, భూ సర్వే , గ్రామ పంచాయతి , ఎంప్లాయిమెంట్ కు సంబంధించిన ఫిర్యాదు ఒక్కటి ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల



పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం ఎస్సైకి ఘన సన్మానం....




రామగుండం:జనం రిపోర్టర్: రామగుండం, ఏప్రిల్ 21. సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులతో రామగుండం ఎస్సై జి సంధ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక దళ్ సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ సేవా సంస్థ ను ఏర్పాటు చేశామని, తద్వారా నిరుపేదలకు విద్యా, వైద్యం ఉపాధి మొదలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా విపత్కర సమయంలో తమ సేవలు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళలను చైతన్యం చేసే దిశగా , చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామగుండం పరిధిలోని యువత మద్యం, మత్తు పానీయాలకు అలవాటు పడి పెడదోవ పడుతున్నారని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో యువతకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోరే మీలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల విషయంలో పోలీసు వారితో సహకరించాలని కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ప్రెస్ క్లబ్ నిర్వాకులు పర్కాల లక్ష్మీనారాయణ, డాక్టర్ నంబయ్య, సమత ఫౌండేషన్ సభ్యుడు గూడూరి లవర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి లారీలతో ప్రజలు బంబేలు..



పొన్నూరు ఏప్రిల్ 21. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో గత నెల రోజుల నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న టర్బో లారీలతో గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు పట్టణ ప్రజలు బంబేలెత్తుతున్నారు. అధికలోడుతో పట్టణ ప్రాంతంలో ఓవర్ స్పీడ్ తో దూసుకు వస్తున్నారు.ఒక పక్క భయంతో పాటు మరోపక్క పట్టణం లో ఈ లారీల వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారు. తెలగాయ పాలెం , వల్లభరావు పాలెం గ్రామాల ప్రాంతాలలో ఈ లారీల స్పీడ్ కు ప్రజలు బయటికి రావాలంటే తీవ్ర భయాందోళనకు గురవుతున్నామనీ తెలిపారు. వేళ్ళ బిపాళ్ళ రాత్రి ,పగలు తేడా లేకుండా ఓవర్ స్పీడ్ తో లారీలు ప్రయాణించటంతో ఎక్కడ ప్రమాదం జరిగి ప్రాణాల పోతాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. డజనుల కొద్దీ అక్రమంగా లారీలు ఓవర్ స్పీడ్ తో తిరుగుతున్న సంబంధిత అధికారులు పట్టినట్లు వ్యవహరించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరి ప్రాణాలు ఎప్పుడు పోతాయో అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల ప్రాణాలు గాలిలో ఎగరక ముందే మట్టి తరలిస్తున్న లారీలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

## జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులుగా గాజాల గోవర్ధన్



హసన్ పర్తి మండలం ఏప్రిల్ 21 జనం రిపోర్టర్: తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యం లో మీడియేటర్ వాల్ ఇంటర్ గా ఎన్ని కై మూడు రోజులు శిక్షణ తరగతుల్లో పాల్గొని వివిధ న్యాయమూర్తుల చేత సర్టిఫికెట్ ను అందుకోవడం జరిగినది,ఈ కార్యక్రమ ప్రారంభం రోజున హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ ఈకార్యక్రమాని ప్రారంబించి అనేక సూచనలు సలహాలు మాకు తెలియజేయడం జరిగింది, అనంతరం గాజాల గోవర్ధన్ మాట్లాడుతూ మములను, లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు కమ్యూనిటీ మధ్య వర్తులుగా నియమించినందుకు గాను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అప్పగించినా ఈ వాల్ ఇంటర్ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని తెలియజేశారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com